ANDHRA BHOOMI Phones: Editorial — 74663
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

Regd. H. 309

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111656

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా	పోస్టు	విమానం
	ద్వారా	ద్వారా	ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	—	—

వివరాలకు
సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు	సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	...	1-20
కంపెనీ, సెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ	...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.	...	1-80

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

నంపుటి 7 : సంచిక 122 ★ సికిందరాబాద్ 13-2-1967 సోమవారం ★ 4 పేజీలు : 10 పైసలు

పెకింగ్ నగరంలో సైనిక పాలన విధింపు

స్థానిక మిలిటరీ కమాండ్, భద్రతా శాఖల సమష్టి ఉత్తర్వు

టోక్యో, ఫిబ్రవరి 12 (ఎ. పి. రాయిటర్)

చైనా రాజధాని నగరంపై మావో ఆధిపత్యాన్ని కట్టుదిట్టం చేయడానికై పెకింగ్ నగరంలో సైనికపాలన విధించడం జరిగినదని జపాన్ ప్రముఖ దినపత్రిక "మైంచి షిమ్ చిమ్" నేడు ప్రకటించింది.

సైనికపాలన విధించటానికై ప్రత్యేక రేళాలు జారీ అయినవి.

పెకింగ్ ప్రజాభద్రతాశాఖ పోలీసుల అధీనంలో ఉండేవి పోలీసు, రాకపోకలు అగ్నిమాపక దళాలన్నిటినీ సైన్యం పర్యవేక్షణను ప్రవేశపెట్టారు.

సైన్యం ఈ బాధ్యతలను చేపట్టాలని నిన్న నిర్ణయం గైకొన్నారు. నేటినుండి దానిని అమలులోకి తెస్తారు. చైనా కమ్యూనిస్టుపార్టీ సైనిక వ్యవహారాల సంఘం ఈనిర్ణయం గైకొన్నది.

గ్రామికవర్గ నియంత్రత్వాన్ని పటిష్టం చేయడం, విప్లవ వ్యతిరేక శక్తులన్నిటిని అణచివేయటం, విప్లవకారులకు తోడ్పడుతూ విప్లవవ్యవస్థను పరిరక్షించడంద్వారా సాంస్కృతిక విప్లవాన్ని పూర్తిచేయడమే ఈ విప్లవ చర్యల ఉద్దేశమని పెకింగ్ ప్రాంతీయ సైనిక కమాండ్, భద్రతాశాఖ సమష్టిగా జారీ చేసిన ఉత్తర్వు వివరించింది

నగర భద్రతా వ్యవహారాల నిర్వహణకై పెకింగ్ సైనిక కమాండ్ పర్యవేక్షణలో సైనిక కంట్రోల్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగినట్లు ఆ ఉత్తర్వు పేర్కొన్నది.

ఈ కంట్రోల్ కమిటీలో ముగ్గురు సైనికాధికారులు మోలి-పావ్ అధ్యక్షుడు లియుచువాన్-సిశావాంగ్ కుప్-జెన్ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

భద్రతాశాఖను గ్రామికవర్గ పోలీసు బలగంగా సైనిక కంట్రోల్ కమిటీ రూపొందిస్తుంది ఈ పోలీసుబలగం మావో భావాలను మార్గదర్శకంగా పెట్టుకొని విప్లవవాదులకు తోడ్పడుతూ విప్లవ వ్యతిరేక, రివిజనిస్ట్ శక్తుల ప్రాబల్యం నిర్మూలించడానికి కృషిచేస్తుంది.

ఇది యిలా ఉండగా. రాజకీయాల నుండి పై దొలగవలసిందిగా రెడ్ ఆర్మీని నాయకులు ఆదేశించారు. ఇప్పటి సాంస్కృతిక విప్లవంలో మావోను పూర్తిగా బలపరచడానికి సైన్యం ఇంత వరకు అంగీకరించలేదన్న దే దానికి కారణం కావచ్చు.

రష్యా సైనిక సన్నాహాలపై మావో వ్యాఖ్య

సింకియాంగ్ రాష్ట్రి పరిహద్దు పొడవునా రష్యా తన సేనలను కేంద్రీకరిస్తున్నదని మావో హెచ్చరిక చేశారు.

"అంతర్జాతీయ సామ్రాజ్యవాదులు, రివిజనిస్టులు తలపెట్టిన" చైనా వ్యతిరేక చర్యల దృష్ట్యా అప్రమత్తంగా ఉండవలసిందని సరిహద్దులోని సైనిక దళాలకుకూడా మావో ఉత్తర్వుజారీ చేశారు.

పూర్తిగా స్వస్థతచెంది ప్రధాని నివాసం చేరిక

ఎన్నికల ప్రచారంలో పాల్గొనే సంకల్పం విరమణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 (పి.టి.ఐ) ముక్కునై తగిలిన దెబ్బకు స్వల్ప శస్త్ర చికిత్స పొంది ప్రధాని ఇందిరాగాంధీ వెల్లింగ్టన్ ఆసుపత్రినుండి నేటి సాయంత్రం తమ నివాసానికి తిరిగి వెళ్ళారు. ప్రధానికి శస్త్రచికిత్స శుక్రవారం వాడు జరిగింది.

ఆసుపత్రిలోని తమ గదిలోనుండి బయటికి వచ్చిన వెంటనే ప్రధాని ఇందిరాగాంధీ ఉల్లాసంగా కనిపించారు. "నా ఆరోగ్యం మెరుగుపడింది నిజానికి పూర్తిగా స్వస్థత చేకూరింది." అని ఆమె అన్నారు.

విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెబుతూ, ఎన్నికలకు ముందు తన నియోజక వర్గానికి తిరిగి కాను వెళ్ళడం లేదని ప్రధాని అన్నారు. ప్రధాని మరి కొన్ని రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. అందుచేత ఇక ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అవకాశంలేదు.

నేటి సాయంత్రం వైద్యులు జారీ చేసిన ప్రకటన ఈ క్రింది వివరాలు తెలుపుతున్నది:- ప్రధాని బాగా కోలుకొన్నారు. చికిత్స సవ్యంగా జరిగింది. ఆమె బాగా కులాసాగా ఉన్నారు. మరి కొన్ని రోజులపాటు విశ్రాంతి గైకొనవలసిందిగా ఆమెకు సలహా ఇవ్వడం జరిగింది.

కాశ్మీర్ గవర్నర్ శ్రీకరణ్ సింగ్, ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, నాగా రాష్ట్రం ముఖ్య మంత్రి శ్రీ పీలూఆదీ ప్రభృతులు నేడు ఆసుపత్రిలో ప్రధానిని కలుసుకొని యోగక్షేమంవిచారించారు

ప్రధానికి సత్వరమే పూర్తిగా స్వస్థత చేకూరాలనే కాంక్ష తెలుపుతూ వందలాది సందేశాలు ఆమె నివాసానికి వస్తున్నవి. ఆమెపై రాళ్ళురువ్విన సంఘటన అవమాన కరమని భువనేశ్వర్ మహిళా సంఘం పంపిన సందేశంలో పేర్కొన్నారు.

శ్రీమతి లలితాశాస్త్రి, ఆమెపుత్రుడు శ్రీహరికృష్ణ, సిక్కిమ్ రాజదంపతులు పాక్ హైకమిషనర్, ప్రధాని సేవాని జనరల్‌కు మూడమంగళం ప్రధానికి సందేశం పంపిన వారిలో ఉన్నారు.

'కాశ్మీర్ బంద్' ఉద్యమ వైఫల్యం

శ్రీనగర్, ఫిబ్రవరి 12 (పి.టి.ఐ) ప్రతిపక్షమైన నేషనల్ కాన్ఫరెన్స్ ఈ రోజు నిర్వహించిన "కాశ్మీర్ బంద్" ఉద్యమం పూర్తిగా విఫలమైంది.

(తొగరా 4 వ పేజీలో)

అస్సామ్ సరిహద్దు ప్రాంతంలో పాక్ సైనికుల కాల్పులు

షిల్లాంగ్ ఫిబ్రవరి 12 (పిటిఐ)

అస్సామ్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో కాచార్ జిల్లాలోని గోవిందపూర్ మండలంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం సైనికులు నిన్న జారత భూభాగం మీదికి కాల్పులుజరిపారు.

కొన్ని మాసాలపాటు సద్దుమణిగి ఉన్న అనంతరం, పాక్ సైనికులు నిన్న నిర్హేతుకంగా కాల్పులు ప్రారంభించారని ఇక్కడి అధికార వర్గాలవారు ప్రకటించారు.

ఈ సంఘటనలో జననష్టమేమీ సంభవించలేదని తెలిపారు.

ఈ సంఘటనపై అస్సామ్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ అధికారులకు తీవ్ర ఆక్షేపణ తెలియచేసింది.

కాచార్ జిల్లాలో సరిహద్దు ప్రాంతం నుండి గతవేలలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం సైనికులు అపహరింపుకు పోయిన సరిహద్దు భద్రతదళ సిబ్బంది సభ్యులు ఇదుగురిని తూర్పుపాకిస్తాన్ అధికారులు ఇంతవరకు మనకు అప్పగించ లేదని అధికార వర్గాలవారు తెప్పారు. ఇంకా ఇటీవల అపహరించబడిన పోలీసు అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా మరికొంత మంది భారతీయులనుకూడా పాక్ అధికారులు అప్పగించలేదని వారు వివరించారు.

అస్సాం- తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాలు పశువుల అపహరణ సంఘటనలు అధికమౌతున్నాయనీ, గత కొన్ని వారాలలో గణనీయమైన సంఖ్యలో పశువులను అపహరించుకు పోయారనీ అధికారవర్గాలవారు వివరించారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం జాతీయ సమైక్యతకు హానికరం

లోహియా, బాల్‌రాజ్‌మధోక్, మసానీల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ఈనెలలో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ విజయం జాతీయ సమైక్యతకు ముప్పుపేటుగా పరిణమించగలదని ఎస్.ఎస్.పి. జనసంఘం, స్వతంత్ర పార్టీల నాయకులు శాసిస్తున్నారు.

జనసంఘ అధ్యక్షుడు శ్రీబాలరాజ్ మధోక్, సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ లోహియా, స్వతంత్రపార్టీ నాయకుడు మసానీలతో యు.ఎన్.ఐ. వార్తాసంస్థ వేర్వేరుగా జరిపిన ఇంటర్వ్యూలలో వారుపై అభిప్రాయం తెలిపారు.

లోక్ సభలో కాంగ్రెస్ మెజారిటీని తొలగించేవరకూ" ఒకేరకమైన అభిప్రాయాలు" కలిపార్టీలు నిస్పృహప్రాతిపదికపై మిశ్రమప్రభుత్వం స్థాపించాలనికోరారు తమసంసిద్ధత తెలిపారు.

ప్రశ్న:- రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోతే దేశసమైక్యత సమగ్రతకు భంగం కలుగుతుందనే అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా?

మధోక్:- కాంగ్రెస్ తిరిగి అధికారం లోకిరావడం దేశసమైక్యతా సమగ్రతలకు ప్రమాదంవర్షడుతుంది. 1947లో దేశవిభజనకు అంగీకరించడం ద్వారా కాంగ్రెస్ దేశసమగ్రతను నాశనం చేసింది. ఆపిమ్మట మిగిలిన భూభాగాలన్నింటిని స్వర్గీయ పటేల్ సమైక్యం చేశారు.

ఆయన మరణించినప్పటినుండి ఆ సమైక్యతను కాంగ్రెస్ క్రమంగా నాశనం చేస్తూ వస్తున్నది. 8 లక్షల జనాభా కలవాగా రాష్ట్రంవంటి రాష్ట్రాలను సరిహద్దులలో ఏర్పాటు చేయుటమే నేడే కాంగ్రెస్ నిర్మిస్తున్న సమైక్యతకు ఉదాహరణలంటిది

జాతీయ సమైక్యత, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణకుకాంగ్రెస్‌నుఅధికారం నుండి గెంటివేయడం అవసరం.

లోహియా:- పైనా, బర్మా, పాకిస్తాన్‌లకు 85 లక్షల ఎకరాలమేరకు భారతి భూభాగాలను తనకై తానుగా దానం చేయడమనే ఘోరఅపరాధాన్ని కాంగ్రెస్ చేసింది. మరి పెక్కు లక్షల ఎకరాల మేరకు పైనా, పాకిస్తాన్

(తొగరా 4 వ పేజీలో)

ఏడుగురు వోటర్ల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం

న్యూఢిల్లీ: ఎన్నికల సందర్భంగా దేశం అంతటా ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలన్నింటిలోకి అతి తక్కువ మంది వోటర్లు ఉన్న కేంద్రం గ్రేట్ నికోబార్ లోని చింగ్నే.

కేవలం ఏడుగురు వోటర్ల కోసం ఈ కేంద్రం ఏర్పాటైనది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ ఏడుగురు వోట్లు వేయడం ఇదే మొదలు.

పోర్ట్ బ్లెయిర్‌కు 800 మైళ్ళ దూరంలో ఉన్న ఈ పోలింగ్ కేంద్రం కోసం అధికారసిబ్బంది 30 గంటల సేపు మోటారులోంచి ప్రయాణం చేయవలసి ఉంటుంది.

గ్రేట్ నికోబార్ లోని పుల్లుంజి అనే మరో పోలింగ్ కేంద్రం ఉన్నది. అక్కడి వోటర్ల సంఖ్య తొమ్మిది.

* * *

మేలుకోసం కీడు

జైపూర్: తన ఇంట్లో దొంగలు పడినందుకు ఇక్కడొక అభ్యర్థి ఎంతో సంతోషించాడు! కారణమేమిటంటే ఎన్నికలకుముందు ఇంట్లో దొంగతనం జరిగితే అది శుభసూచన అని అతడి విశ్వాసం. 1957 లో ఎన్నికలకు మూడురోజులముందు అతడి ఇంట్లో దొంగతనం జరిగింది. అప్పుడతను ఎన్నికైనవాడు. 1962 లో దొంగతనమేమీ జరగలేదు- వోడిపోయాడు. ఇప్పుడు దొంగతనం జరిగింది కనుక గెలుపు ఖాయమని అతని విశ్వాసం.

* * *

వోట్లడిగే గుర్రం

అహ్మదాబాద్. మహారాష్ట్ర జనతాపరిషత్ నాయకుడు ఇందులాల్ యాజ్ఞిక్ ఎన్నికల గుర్రు గుర్రం".

ప్రచారానికిగాను ఒక కొయ్య గుర్రాన్ని తయారుచేసి పూరంజాఉన్నారు "వయచేసి నాకే మీలోటు వెయ్యండి" అని గుర్రం బొమ్మను నిలుపోబెట్టిన చెక్కల పెట్టెమీద బ్రాహారు.

* * *

రేపు సిగతి ఇంతేలే!

జైపూర్: ఇక్కడొక పార్టీ ప్రచార కార్యాలయం ముందు రణుకుతున్న ఒక ముసలి బిచ్చగాడు విజ్ఞాపాత్ర చేతపట్టుకుని పైసాకోసం బాలాసేవు ప్రాధేయపడ్డాడు "పోబొమ్మ"ని అక్కడివారు చిరాకు పడగా "వోట్లడిగినప్పుడు మీకూ ఇదేగతి పడుతుంది లెమ్మ"ని శపించి వెళ్ళాడు.

సంగారెడ్డి సమీపంలో ఘర్షణకు కారకులైన 20 మంది నిర్బంధం

[ఆంధ్రభూమి ప్రతినిధి]
హైదరాబాద్, ఫిబ్రవరి 12

సంగారెడ్డి నియోజక వర్గంలోని (మెదక్ జిల్లా) తెర్పోల్ గ్రామం వద్ద నిన్న రాత్రి రెండువర్గాల మధ్య ఘర్షణ పలితంగా 11 మంది గాయపడ్డారు.

ఘర్షణ సందర్భంలో 20 మందిని పోలీసులు అరెస్టు చేసారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. రామచంద్రారెడ్డి ఎన్నికలపథలో మాట్లాడటానికి తెర్పోల్ వెడుతుండగాఅయనను వారిలో అటకాయించిదుండగంచెయ్యాలని రెండవ వర్గం వారు కుట్రచేసారని పలితంగా ఉభయవర్గాల మధ్య ఘర్షణ జరిగినదని మొదటి వర్గంవారు ఆరోపించారు.

ఇటువంటి సంఘటనలు మరో సారి జరగకూడదని పోలీసులు ఉభయ అభ్యర్థులను- శ్రీనరసింహారెడ్డిని (ఇండిపెండెంట్), శ్రీరామచంద్రారెడ్డి (కాంగ్రెసు)ని -హెచ్చరించారు.

ఉభయ అభ్యర్థులు సభలు జరపకుండా లోగడ ఇచ్చిన అనుమతిని పోలీసులు రద్దు చేసారు.

ఈ నియోజకవర్గంలో 16వ తేదీన పోలింగు జరగవలసి ఉన్నది.

బహిరంగసభలో మాట్లాడటానికి కాంగ్రెస్ అభ్యర్థి జీపులో తెర్పోల్ వెడుతుండగాఇండిపెండెంట్ అభ్యర్థివర్గానికిచెందిన వారు వారిలో అడ్డాలు పెట్టారని, కాంగ్రెస్ అభ్యర్థి, అతడి అనుయాయులు అడ్డాలు పెట్టిన చోటనాగే టప్పటికి రోడ్డుకు ఇటువైపునుండి కొందరు, అటువైపునుండి కొందరు వచ్చి లాఠీలు, రాళ్ళతో కొట్లాటకు తలపడ్డారని పోలీసులు చెబుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజ్ఞప్తిని పురస్కరించుకుని వెనుకనే వస్తున్న పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

దౌర్జన్యంచేసిన వారిలో ఐదుగురిని తన అనుయాయులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్టు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామచంద్రారెడ్డి, నేడు హైదరాబాదీ మండి సంగారెడ్డికి వచ్చిన పత్రికా ప్రతినిధులకు చెప్పారు. తెర్పోల్ గ్రామంలో కాను ప్రసంగించవలసిఉన్న బహిరంగ సభపై ప్రత్యర్థి వర్గంవారు దాడిజరిపి సభలో బుర్రకథచెబుతున్న బృందంవారి సామాగ్రినిధ్వంసంచేసారని ఉభయ వర్గాలమధ్య కొట్లాట జరిగిందనీ ఆయన ఆరోపించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జగపతిరావుగారి ఇంటి ముందు ఆగి ఉన్న ఒక జీపుపై శ్రీరామచంద్రారెడ్డిశిబిరం వారురాళ్లువేయగాఒకరుగాయపడ్డారని వంగారెడ్డి పోలీసులు తెలియచేసారు.

మెదక్ జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేసారు.

జోగిపేటలో కూడా నిన్న రాత్రి ఇద్దరు అభ్యర్థుల వర్గాలమధ్య కొట్లాట జరిగినట్టు వార్తలు వచ్చాయి.

నగరంలో సంఘటన

నగరంలో నేటి ఉదయం కొంత లోయిగూడాలో ఒక సంఘటన పలితంగా ఇండిపెండెంట్ అభ్యర్థి వర్గానికి చెందిన నలుగురు గాయపడినట్టు ఆ వర్గం వారు ఆరోపించారు.

పోలీసు ఉద్యోగి కంటికి దెబ్బ

ఎన్నికలప్రచారసంరంభంలో సంఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (యు.యన్ ఐ)

గుంటూరుజిల్లా గూడవల్లిగ్రామంలో గత శుక్రవారం వాడు ముఖ్యమంత్రి ప్యాగత్సవ సంరంభంలో ఒకపిల్లవాని చేతిలోని జండాకర్ర పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎ హనుమంత రెడ్డి కంటికి ప్రమాదవశాత్తు గుచ్చుకొన్నందున ఆయన కన్ను పోయింది.

ముఖ్యమంత్రి ఉన్న కారు వెనుకనే వస్తున్న జీపులో పోలీసు అధికారి ఉన్నారు. కాంగ్రెస్ పతాకను చేతిలో పట్టుకొని రోడ్డుమీద నిలబడి ఉన్న బాలుడు. ముఖ్యమంత్రి కారు పోతున్నపుడు జండాను క్రిందికిలాగాల్సిన్నాడు. జండాకర్ర రెండవకొస జీపులోఉన్న పోలీసు అధికారి ఎడమకంటిలో గుచ్చుకొనింది.

శ్రీ హనుమంతరెడ్డిని హైదరాబాద్ తీసుకువచ్చి ఆసుపత్రిలో చేర్చారు కంటిగుడ్డును తీసివేయాలని డాక్టర్లు చెప్పారు.

యు. పి. కాంగ్రెస్ నాయకుడు అల్గురాయ్ శాస్త్రి మృతి

లక్నో, ఫిబ్రవరి 12 (యు ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షుడు అల్గురాయ్ శాస్త్రి నేడు బలరామ్‌పురం ఆసుపత్రిలో మృతి చెందారు.

ఆయన కొంత కాలంగా వ్యాధిగ్రస్తులై ఉన్నారు.

వివిధ పార్టీల బలాబలాల పరిశీలన-6

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బోటాబోటి మెజారిటీవస్తే ఘనవిజయమే

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
హైదరాబాద్ ఫిబ్రవరి 12

ఈ వారమధ్యనుండి రాష్ట్రంలో జరుగనున్న పోలింగ్‌లో కాంగ్రెసుకు తిరిగి అధికారంలోకి వస్తుందో వాలా లేదాలనేదానికన్నా యేనర్గంవారి వాయకత్వం వెలలోవాలనేదే ముఖ్యంగా నిర్ణయంకానున్న సమస్యలనేదిసర్వత్రాస్పష్టముగా వ్యక్తమౌతున్నది.

రాష్ట్ర మంతటా కమ్యూనిస్టేతర అభ్యర్థులలో అధికభాగం కాంగ్రెస్‌లో చేరిదో ఒకవర్గానికిచెందిన వారేనన్న విషయం నేడు అభ్యర్థులకోసాలానికి తెలుసు కాబట్టి రెండెద్దులు-నక్షత్రం- జ్యోతి-కైవీల్ మొదలైనగుర్తులలోఎవరికేది లభించిందనేది కేవలం కాకతాళీయం.

ఆదిగాక, కాంగ్రెస్ మండి చీలి వచ్చినవారికి స్వతంత్రపార్టీ, జనసంఘం తమపార్టీ చిహ్నాలను కాలాఉదారంగా కేటాయించాయనే విషయం లోగడ మేము ప్రకటించిన ఎన్నికల సమీక్షలలోనే పేర్కొన్నాము. నేడు కాంగ్రెస్ వాదులుగా చెలామణి అవుతున్నవారు నైతం మాజీ కాంగ్రెసీ వాదులైన ఈ అభ్యర్థులకు బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. ఈ అభ్యర్థులను ఎన్నికైన పిమ్మట శాసనసభ కాంగ్రెస్ పక్షంలో చేర్చుకోవటం జరుగుతుందనీ. అందుచేత వారికి వోటు వేయవలసిందనీ, నిప్పం కోచంగా కాంగ్రెస్ ప్రముఖులు వోటర్లకు చెబుతున్నారు.

నాయకుల మాటకు — వారి అనుచరుల చర్యలు

కాంగ్రెసునుండి పైరోలిగి పోటీ చేస్తున్న అభ్యర్థులనుఖండిస్తూ, వారిని వోడించవలసిందని రెండు వర్గాలకు చెందిన నాయకులూ బాహాటముగా ప్రజలకు విజ్ఞప్తులు చేయడం జరిగింది. కాని వారి అనుయాయులు మాజీకాంగ్రెసు వాదులైన అభ్యర్థుల తరపున నిరాటంకంగా కృషి జరుపుతుండటంతో నాయకుల మాటలు కేవలం బూటకంగా తెలిసినవి. అనుచరుల ఆచాయకుల ప్రకటనలకుప్రజలు అంతగా విలువ ఇవ్వడంలేదు. నిజానికి నేడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసీ కమిటి అనేదేలేదు. ప్రతిచోట కనిపించేది "రెండు పేర్లేరు పార్టీలుఅనిచెప్పవలసివస్తున్నది ఎక్కడ చూసినాఇతరెండూవారాలూ పిట్టువలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నవి ప్రముఖులను ఓడించాలని

ఉభయ వర్గాల దీక్ష

ఉభయ వర్గాలకుచెందిన ముఖ్యులు పోటీచేసే వరవరావుపేట, రావూర్, ముదిసేవల్లి, విజయనగరం, అత్కూరు కందుకూరు, కావలి, ఉయ్యూరు, నిడ్దిపేట, కాళహస్తి, పాయల్పాడు మొదలైన పెక్కు నియోజకవర్గాలలో తమ ప్రత్యర్థి వర్గానికిచెందిన వారిని వోడించడానికి కాంగ్రెస్‌లోని ఇరువర్గాలవారు పర్యవిధాలా ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్షపార్టీల అభ్యర్థుల తరపున సైతం వారు బాహాటంగా ప్రచారం జరుపుతుండటంతో ప్రతిఘటనాంశ ప్రబలంగా కనుపిస్తున్నది

పార్టీ ఆదేశమునకు తృణప్రాయంగా ఎంచి యథేచ్ఛగా మెలగడంలో నెల్లూరు జిల్లా డి.సి.సి. అధ్యక్ష కార్యదర్శులను మించినవారు బహుశా మరెవరూ లేరేమో. డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖర రెడ్డి తన జీవుకాయులతో కమ్యూనిస్టుపార్టి పక్షాలతోనిహా వివిధ పార్టీల జెండాలు పెట్టుకొని తిరుగుతున్నారు. ప్రత్యర్థివర్గానికి చెందిన కాంగ్రెసు అభ్యర్థులతో పోటీచేస్తున్న అభ్యర్థులు ఏయేపార్టీల వారైనా ఆ యా పార్టీ జెండాలు జీపుకు కట్టుకొని ఆయన ప్రచారం చేస్తున్నారు. రావూరులో రైతుసీల్ గుర్తు, కనిగిరిలో సుత్తె-కొడవలి గుర్తు ఆత్మకూరులోనత్రం గుర్తుతీవరంగా ఎక్కడికక్కడవారు ప్రచారం సాగిస్తున్నారు. ఇకడి. సి. సి కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి అధ్యక్షుడు ఎన్. తిరంగాలో కలసి ఒకే సభా వేదికపై నుండి ప్రసంగిస్తూ. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ జి. సి. కొండయ్యతో పోటీ చేస్తున్న స్వతంత్ర పార్టీ అభ్యర్థికి వోటు చేయదలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ తంద్రశేఖరరెడ్డి, ఆయన అనుచరులు ఇటీవల ఒకసారి ఇరకాటాన పడవలసి వచ్చింది కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నెల్లూరుపేట బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసీ అభ్యర్థికే వోటు చేయవలసిందని ఉద్బోధించడంతో డి. సి. సి. వాయకులకు కొంత ఇబ్బందికలిగింది కాంగ్రెస్ అధ్యక్షుడు వెళ్ళిపోయిన వెంటనే, డి. సి. సి. వాయకులు ప్రజలందరిని తిరిగి సమావేశపరచి కాంగ్రెస్ అధ్యక్షుడి నిజప్రతిని పాటించనవసరంలేదని స్వతంత్ర పార్టీ అభ్యర్థికే వోటు చేయవలసిందని అదే వేదికపై నుండి ప్రసంగించారు. కాంగ్రెస్ లోని ప్రముఖ నాయకులు. పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తున్నశక్తులతో బాహాటంగాకలసి మెలసి వ్యవహరిస్తున్నారు. ఉయ్యూరు నియోజకవర్గంలో తదితర రాజకీయ పార్టీలన్నిటితోపాటు కాంగ్రెసులోని ఒకవర్గం వారుకూడా తమపార్టీ అభ్యర్థి శ్రీ కాశాని వెంకటరత్నానికి వ్యతిరేకముగా ఇండిపెండెంట్ అభ్యర్థి (శ్రీ) కడియాల వెంకటేశ్వరరావుకు అండగా నిలిచారు.

'పార్టీలకన్నా కులంముఖ్యం'

ఇచ్చట నున్నికల ప్రచారంలో "కులం" విలయతాండవం చేస్తున్నది. కులం పేరట ప్రచారంచేసే ధోరణి అన్ని పార్టీలలో సమానంగా కానవస్తున్నది ఒకపార్టీవారు ఒక నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న ఒకానొక కులం అభ్యర్థిని నిరయించినప్పుడు అదేకులానికి చెందిన మరొకరిని "సైధవ వాక్పాలిలో" నిలిపి వోట్లు చీల్చి తమకు కావలసిన వారి విజయానికి మార్గసుగమం చేసుకోవటానికైతం పాల్పడుతున్నారు. దీనివల్ల అధిక సంఖ్యాకులున్న కులంవారిట్టుల చీలిపోయి ప్రతిపక్ష అభ్యర్థి గెలిచినా పరవాలేదనే ధోరణితో వ్యవహరిస్తున్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెసు మార్క్సిస్టు కమ్యూనిస్టు

(మిగతా 10 వ పేజీలో)

ఆంధ్ర కాంగ్రెస్‌లో చీలికలు ఉన్నా గెలుపు ఖాయం

కేంద్ర మంత్రి సంజీవరెడ్డి అభిప్రాయం

మద్రాసు, ఫిబ్రవరి 12 (పి టి ఐ)

జనరల్ ఎన్నికల అనంతరం ప్రధాని ఎవరు కావాలనే విషయాన్ని చర్చించడానికి ఇది సమయం కాదని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీయే ప్రధానిగా కొనసాగడం మంచిదని శ్రీ అతుల్య ఘోష్ తన అభిప్రాయం ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించగా, అటువంటి ఊహాగానాలు ఇప్పుడు ఎవరు చేసినా తప్పేనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసీ వారుకలసికట్టుగా, ఎన్నికలలో పనిచేయడంలేదని కథనం అంగీకరించారు. ఆ పరిస్థితి దురదృష్టకరం. అయితే కమ్యూనిస్టు పార్టీకూడా రెండుగా చీలిపోవడం కాంగ్రెసుకు అదృష్టమే. దానివల్ల కాంగ్రెస్‌కు మెజారిటీవస్తుందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసీలోని ఇరు వర్గాలూ రాజీకుదుర్చుకోక తప్పదనీ, అది తప్ప మరో మార్గం లేదనీ ఆయన అన్నారు.

శాసన సభా నాయకత్వానికి పోటీ చేయనున్నట్టు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటించిన విషయాన్ని ఒక విలేకరి ప్రస్తావించగా దానిలో తప్పేమీ లేదని ఆయన సమాధానమిచ్చారు.

రాష్ట్రపతి తనకు నచ్చిన వారి చేత మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయించే అవకాశం కల్పిస్తే అది సైనిక పాలనకు దారి తీస్తుందని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు.

సమ్మె కొనసాగించాలని విద్యుచ్ఛక్తిశాఖ ఆంధ్ర ప్రాంత సిబ్బంది నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 12

ఆంధ్రప్రాంత విద్యుచ్ఛక్తిశాఖలోని 12 వేల మంది నిరవధికంగా సమ్మెను కొనసాగిస్తారని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ నేడు ప్రకటించారు.

సిబ్బంది సంఘం ప్రతినిధులకు, విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షునికి మధ్య చర్చలు విఫలం కావడంవల్ల ఈ నిర్ణయం గైకొనవలసి వచ్చినదని జనరల్ సెక్రటరీ వివరించారు.

సమ్మె చేస్తున్న కార్మికులు విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నారనే ఆరోపణలను ఆయన ఖండించారు. ప్రభుత్వం రికూటిట్ చేసిన సిబ్బందికి అనుభవంలేదు వాళ్ళు కావడం వల్ల ఇలా ఉరుగుట జరుచున్నదని ఆయన అన్నారు.

బాయ్ కాట్ జాబ్ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచాలనీ, బోనుగు శాతం తగ్గింపు ఇవ్వాలనీ, గ్యాట్యూటీ మొదలైన సౌకర్యాలు కల్పించాలనీ విద్యుచ్ఛక్తి సిబ్బంది కోరుతున్నారు.

కామరాజ్‌కు ఒక వారం విశ్రాంతి అవసరమని డాక్టర్ల సలహా

మద్రాసు, ఫిబ్రవరి 12 (యుఎన్ ఐ)

శ్రీ కామరాజ్ ఆరోగ్య పరిస్థితి మరికొంత మెరుగుపడినట్టు వైద్యులు నేడు ప్రకటించారు నేడు ఆయన తనంతటతాను లేచి కూర్చోగలిగారు. నిలబడానికి కూడా ప్రయత్నిస్తున్నారు. అయితే వారంరోజులపాటు విశ్రాంతి తీసుకోవడం అవసరమని డాక్టర్లు సలహా ఇచ్చారు.

నిన్న ఆయనకు స్వల్ప

హెక్టార్‌కు 64 బస్తాలు పండే కొత్తరకం గోధుమ విత్తనం

"సోనోరా-64" అంటే స్వర్ణమే అనుకోండి-అంటాడు శ్రీ చందన్ రామ్-ఎవరబ్బా సోనోరా-64 రకం గోధుమల ప్రవక్త అనే!

అవును మరి. హర్యానా రాష్ట్రంలోని నీలా ఖేడిబ్లాక్‌లో ఇంతవరకీ కూడా 0.8 హెక్టార్ల భూమి నుండి 50 క్వింటాల్స్ గోధుమలు పండలేదు. ఆ భాగ్యం ఒక్క చందన్ రామ్‌దే అయింది. అంతటి దిగుబడి నతడికి ఇచ్చింది సోనోరా-64 గోధుమ రకమే. అందుకే సోనోరాకు మారు పేరు స్వర్ణమంటాడు చందన్ రామ్.

గత సంవత్సరం నీలా ఖేడిలోని విస్తరణ విద్యాసంస్థ వారు క్రొత్తగావచ్చిన సోనోరా-64 రకం గోధుమలు సాగు చేసి ప్రదర్శించదానికని ఆర్గురు అభ్యుదయ కాంక్షుల రైతులకు పంచారు. వారిలో ఒకడు దాదాపూర్ గ్రామవాసి అయిన 55 ఏళ్ళ చందన్ రామ్ అయిదుగురు రైతులకు హెక్టారుకు 41 క్వింటాల్సు కన్న ఎక్కువ దిగుబడి లభించింది. కాని చందర్ రామ్ వారినందరినీ తలదన్ని హెక్టారుకు 64 క్వింటాల్స్ గోధుమలు పండించాడు. అంటే ఆ ప్రాంతంలోని సాధారణ రకాలయిన ఎ-281, ఎ-278 రకాలకన్న మూడు రెట్లు ఎక్కువ దిగుబడి అన్నమాట.

హర్యానా రైతు చందన్ రామ్

క్రొత్త పైర్లను సాగుచేయడమన్నది చందన్ రామ్‌కేమీ క్రొత్తకాదు విస్తరణ విద్యా సంస్థవారి సలహామేరకు సంకర మొక్క జొన్నను పండించి హెక్టారుకుండే 88 క్వింటాల్స్ దిగుబడిని పొందాడు. అట్లాగే 320 ఎఫ్-రకపు వ్రత్తినీ పరిచయిస్తూ హెక్టారు నుండి 15 క్వింటాల్సు దిగుబడిని పొందుతున్నాడు.

చందన్ రామ్ సోనోరా-64 గోధుమలను పండించడానికిముందుగా నీలా ఖేడి సంస్థకు వచ్చి అక్కడ ఈ గోధుమరకం యొక్క సాగు పద్ధతులను గురించిన ప్రదర్శనను చూచి తుణ్ణంగా తెలుసుకున్నాడు. సోనోరా 64 విత్తనాలను (ముదుపట్టించి శుద్ధిచేయబడిన వాటిని) అక్కడనుండే తీసుకువెళ్ళాడు.

ప్యాకేజి పద్ధతులను తుచతప్పకుండా పాటించాడు. బాగలితో బాగాదున్ని పట్టేలాగి తన పొలాన్ని మంచి పదునుకు తెచ్చాడు. విత్తనాలు చల్లడానికొకవారం ముందునీరు పెట్టాడు. అంతకు ముందు ఖరీఫ్‌లో మొక్క జొన్న పండించినపుడు పొలానికి హెక్టారుకు 50 బండ్లకొప్పున పశువులపెంటవేశాడు కనుక ఈ సారి పశువులపెంట అవసరమే లేదు. విత్తనాలు చల్లేముందు హెక్టారుకు 875 కిలోల అమోనియం సల్ఫేట్, 250 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 75 కిలోల పొటాసియం సల్ఫేట్ కొప్పున వేశాడు.

నీలా ఖేడి సంస్థవారు-అరు విచ్చిన్న గొర్రు పాయంతో హెక్టారుకు 90 కిలోలకొప్పున విత్తనాలను నాటాడు. నాటిన 20 రోజులకు మొదటితడి పెట్టాడు. కలుపుమొక్కలు లేకుండా రెండుసార్లు సైపాటుచేశారు.

మొదటి తడికి 15రోజుల తర్వాత రెండవ తడిపెడుతూ, హెక్టారుకు 125 కిలోల-అమోనియం సల్ఫేట్ చొప్పున వేశాడు. మరో 20రోజుల తర్వాత మూడవసారి నీరుపెట్టాడు.

"మామూలు గోధుమ రకాలయితే పూతమీదవున్న పైరుకు నీరుపెట్టము ఎత్తబాగా కాచినా, పడగడ్డులు వచినా, పైరుకు నీరు-అవసరంవున్నా పెట్టము. నీరు పెడితే పైరువాడిపోతుంది. కాని సోనోరా-64 వంటి పొట్టి రకానికి ప్రమాదంలేదు. కనుక ఈ పైరుకు నీరుపెడితే అది బాగా పుంజుకుంటుంది-" అని వివరించాడు. చందన్ రామ్. పైరుపూతమీద వుండగా ఒకసారి గింజలు పాలుపోసుకుంటుండగా మరొకసారి నీరుపెట్టాడు.

స్థానిక రకాల పైర్లకన్న ఎక్కువ విలకలు వేసింది చందన్ రామ్‌యొక్క గోధుమపైరు. కొన్ని మొక్కలకయితే 50 విలకలుకూడా వున్నాయి. దాదాపూర్‌లోని రైతులు- పొట్టిగావున్న ఈసోనోరా-64 ఎక్కువ దిగుబడిఎక్కడ ఇస్తుందిలే-అని అనుమానించారు. కాని కొందరు మాత్రం తురకంమీద విశ్వాసం కల్గి వున్నారు. ఇట్లా ఆవూరిరైతులలో రెండువర్గాలున్నాయి. అందుచేత రెండు వర్గాలవారూ కోతదినానికోసం తహతహలాడుతూ ఎదురుచూడసాగారు

ఎట్టకేలకు ఆ దినం రానేవచ్చింది. దాదాపూర్ గ్రామంనుండే ఆ చుట్టుప్రక్కల గ్రామాలనుండే 50 మంది రైతులు చందన్ రామ్ పొలంలో గుమికూడారు. వారి సమక్షాన ఆ పైరు కోయబడి, నూర్చబడి తూకం వేయించబడింది. మొత్తం హెక్టేరుకు 64 క్వింటాల్స్ చొప్పున దిగుబడి వచ్చింది ఇది చూచి రైతులందరూ ముక్కుమీద వేలు వేసుకున్నారు.

చాలమంది రైతులు- అక్కడికక్కడే చందన్ రామ్‌నుండి విత్తనాలకని గోధుమలుకొని తమ గ్రామాలకు తీసుకు వెళ్ళారు. అవి లాగోధుమలకు ఎంత గిరాకీ ఏర్పడిందంటే-చందన్ రాంతన నిమిత్తం తీసివుంచుకున్న విత్తనాలలో కొంతకూడా అమ్మవలసి వచ్చింది. ఈ విధంగా ఈ రబీ కాలంలో 40 హెక్టేర్ల వైశాల్యంలో సోనోరా 64 పండించడానికి చందన్ రామ్ కారకుడయాడు.

ఈ స్వర్ణ తుల్యమైన "సోనోరా 64"ను గురించి చందన్ రామ్ ఇట్లా అంటాడు" అది బాగా ఎరువులను కోరుతుంది. నీరు కావాలంటుంది, కాని అంత బాగా దిగుబడినీ ఇస్తుంది. నా ఈ 0.8 హెక్టేర్లు భూమి నుండి 50 క్వింటాల్స్ గోధుమలు వచ్చాయి. ఈ సారి నా 8 హెక్టేర్ల భూమినుండి 600 క్వింటాల్స్ గోధుమలు రావాలి. అందుకోసం కృషి చేస్తాను"

ప్రకటన

నిజామాబాద్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ, జానకంపేట

ఇందుమూలముగా అందరికి తెలియజేయడమేమనగా, రోజు కావలసినంత చెఱకు సప్లయి కాకపోవటంచేత ఫ్యాక్టరీ నిలచి-నిలచి పనిచేయుచున్నది. ఇట్లు పనిచేసిన నష్టమువచ్చును. అందుచేత 1966-67సీజను 15-2-67 తారీకున పూర్తిచేయవలసి వచ్చింది. రైతు లెవరైనను కాంట్రాక్టు చేసినచెఱకును ఇంకను సప్లయిచేయవలసి యున్న 15-2-67 తారీకులోపున సప్లయిచేయవలయును,

మేనేజింగ్ డైరెక్టరు

అమ్మకమునకు

"ఎసిడ్ అండ్ పీల్ జార్స్, కాళ్ళిన ఇటుకలు ఇన్సులేషన్ ఇటుకలు, క్వార్ట్స్ అండ్ పెల్స్పెర్ పౌండరు, పాల్ట్ గేజ్ స్టోన్ పేర్ పైపులు; కాల్కెల్; పైర్కెల్.

ప్రాయండి:

రామకృష్ణ జార్స్ అండ్ ఇన్సులేటర్స్,

రాజమండ్రి-1

ప్రకటన

కేరుకు చివర లిమిటెడ్ అను పదముగాని ప్రయివేటు లిమిటెడ్ అను పదములుగాని చేర్చకుండా పత్యులభాధ్యతలను పరిమితము చేస్తూ దిగువ కనబడిన కంపెనీ పేరుకు ఎదురుగా గల వస్తువుకు చీఫ్ ప్రమోటరుగా మరియు ప్రసిడెంటుగా ఆ కంపెనీ రిజిష్టరు చేసుకొనడానికి లైసెన్సులను మంజూరు చేయవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తులు పంపడమైనది. 1956 కంపెనీల చట్టములో 25 సెక్షను క్రిందను 1962 ఆంధ్రప్రదేశ్ కాన్‌స్టిట్యూషన్ కంపెనీల చట్టము క్రిందను ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

1. అత్తులూరి రామవెంకట సుబ్బారావు చీఫ్ ప్రమోటరు, చందలూరు ఖాదీ అండ్ విలేజ్ యిండస్ట్రీస్ అసోసియేషన్, చందలూరు గ్రామం మరియు పోస్టు, దర్శి తాలూకా, నెల్లూరుజిల్లా.

ఈ కంపెనీ ప్రధాన లక్ష్యములు: ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్‌ను పర్యోదయ సిద్ధాంతములతో వెలుగొప్పుట. ఈ సంస్థల నియమావళి ఆపై తెలిపిన చిరునామాలో చూచుకొనవచ్చును. వ్యక్తిగతా, భర్తృగతా, సంస్థ లేక కార్పొరేషన్‌గా ఈ విధముగా దరఖాస్తు సంబంధపడే విషయములో యేమైనా అడ్డేపణలున్నట్లయితే వాటిని ఈ ప్రకటన వెలువడిన 30 రోజులలోగా ప్రాతమూలముగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల అడిషనల్ సెక్రటరీగారికి మరియు ఆంధ్రప్రదేశ్ కాన్‌స్టిట్యూషన్ కంపెనీల రిజిస్ట్రారు కైరతాబాదు హైదరాబాదు- 4 వారికి తెలియజేయవలయును.

(R-5791)

ప్రకటన

"సోనోరా-64" అంటే స్వర్ణమే అనుకోండి-అంటాడు శ్రీ చందన్ రామ్-ఎవరబ్బా సోనోరా-64 రకం గోధుమల ప్రవక్త అనే!

అవును మరి. హర్యానా రాష్ట్రంలోని నీలా ఖేడిబ్లాక్‌లో ఇంతవరకీ కూడా 0.8 హెక్టార్ల భూమి నుండి 50 క్వింటాల్స్ గోధుమలు పండలేదు. ఆ భాగ్యం ఒక్క చందన్ రామ్‌దే అయింది. అంతటి దిగుబడి నతడికి ఇచ్చింది సోనోరా-64 గోధుమ రకమే. అందుకే సోనోరాకు మారు పేరు స్వర్ణమంటాడు చందన్ రామ్.

గత సంవత్సరం నీలా ఖేడిలోని విస్తరణ విద్యాసంస్థ వారు క్రొత్తగావచ్చిన సోనోరా-64 రకం గోధుమలు సాగు చేసి ప్రదర్శించదానికని ఆర్గురు అభ్యుదయ కాంక్షుల రైతులకు పంచారు. వారిలో ఒకడు దాదాపూర్ గ్రామవాసి అయిన 55 ఏళ్ళ చందన్ రామ్ అయిదుగురు రైతులకు హెక్టారుకు 41 క్వింటాల్సు కన్న ఎక్కువ దిగుబడి లభించింది. కాని చందర్ రామ్ వారినందరినీ తలదన్ని హెక్టారుకు 64 క్వింటాల్స్ గోధుమలు పండించాడు. అంటే ఆ ప్రాంతంలోని సాధారణ రకాలయిన ఎ-281, ఎ-278 రకాలకన్న మూడు రెట్లు ఎక్కువ దిగుబడి అన్నమాట.

క్రొత్త పైర్లను సాగుచేయడమన్నది చందన్ రామ్‌కేమీ క్రొత్తకాదు విస్తరణ నిర్వాహక సంస్థవారి సలహామేరకు సంకర మొక్క జొన్నను పండించి హెక్టారుకుండే 88 క్వింటాల్స్ దిగుబడిని పొందాడు. అట్లాగే 320 ఎఫ్-రకపు వ్రత్తినీ పరిచయిస్తూ హెక్టారు నుండి 15 క్వింటాల్సు దిగుబడిని పొందుతున్నాడు.

చందన్ రామ్ సోనోరా-64 గోధుమలను పండించడానికిముందుగా నీలా ఖేడి సంస్థకు వచ్చి అక్కడ ఈ గోధుమరకం యొక్క సాగు పద్ధతులను గురించిన ప్రదర్శనను చూచి తుణ్ణంగా తెలుసుకున్నాడు. సోనోరా 64 విత్తనాలను (ముదుపట్టించి శుద్ధిచేయబడిన వాటిని) అక్కడనుండే తీసుకువెళ్ళాడు.

ప్యాకేజి పద్ధతులను తుచతప్పకుండా పాటించాడు. బాగలితో బాగాదున్ని పట్టేలాగి తన పొలాన్ని మంచి పదునుకు తెచ్చాడు. విత్తనాలు చల్లడానికొకవారం ముందునీరు పెట్టాడు. అంతకు ముందు ఖరీఫ్‌లో మొక్క జొన్న పండించినపుడు పొలానికి హెక్టారుకు 50 బండ్లకొప్పున పశువులపెంట వేశాడు కనుక ఈ సారి పశువులపెంట అవసరమే లేదు. విత్తనాలు చల్లేముందు హెక్టారుకు 875 కిలోల అమోనియం సల్ఫేట్, 250 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 75 కిలోల పొటాసియం సల్ఫేట్ కొప్పున వేశాడు.

నీలా ఖేడి సంస్థవారు-అరు విచ్చిన్న గొర్రు పాయంతో హెక్టారుకు 90 కిలోలకొప్పున విత్తనాలను నాటాడు. నాటిన 20 రోజులకు మొదటితడి పెట్టాడు. కలుపుమొక్కలు లేకుండా రెండుసార్లు సైపాటుచేశారు.

మొదటి తడికి 15రోజుల తర్వాత రెండవ తడిపెడుతూ, హెక్టారుకు 125 కిలోల-అమోనియం సల్ఫేట్ చొప్పున వేశాడు. మరో 20రోజుల తర్వాత మూడవసారి నీరుపెట్టాడు.

"మామూలు గోధుమ రకాలయితే పూతమీదవున్న పైరుకు నీరుపెట్టము ఎత్తబాగా కాచినా, పడగడ్డులు వచినా, పైరుకు నీరు-అవసరంవున్నా పెట్టము. నీరు పెడితే పైరువాడిపోతుంది. కాని సోనోరా-64 వంటి పొట్టి రకానికి ప్రమాదంలేదు. కనుక ఈ పైరుకు నీరుపెడితే అది బాగా పుంజుకుంటుంది-" అని వివరించాడు. చందన్ రామ్. పైరుపూతమీద వుండగా ఒకసారి గింజలు పాలుపోసుకుంటుండగా మరొకసారి నీరుపెట్టాడు.

స్థానిక రకాల పైర్లకన్న ఎక్కువ విలకలు వేసింది చందన్ రామ్‌యొక్క గోధుమపైరు. కొన్ని మొక్కలకయితే 50 విలకలుకూడా వున్నాయి. దాదాపూర్‌లోని రైతులు- పొట్టిగావున్న ఈసోనోరా-64 ఎక్కువ దిగుబడిఎక్కడ ఇస్తుందిలే-అని అనుమానించారు. కాని కొందరు మాత్రం తురకంమీద విశ్వాసం కల్గి వున్నారు. ఇట్లా ఆవూరిరైతులలో రెండువర్గాలున్నాయి. అందుచేత రెండు వర్గాలవారూ కోతదినానికోసం తహతహలాడుతూ ఎదురుచూడసాగారు

ఎట్టకేలకు ఆ దినం రానేవచ్చింది. దాదాపూర్ గ్రామంనుండే ఆ చుట్టుప్రక్కల గ్రామాలనుండే 50 మంది రైతులు చందన్ రామ్ పొలంలో గుమికూడారు. వారి సమక్షాన ఆ పైరు కోయబడి, నూర్చబడి తూకం వేయించబడింది. మొత్తం హెక్టేరుకు 64 క్వింటాల్స్ చొప్పున దిగుబడి వచ్చింది ఇది చూచి రైతులందరూ ముక్కుమీద వేలు వేసుకున్నారు.

చాలమంది రైతులు- అక్కడికక్కడే చందన్ రామ్‌నుండి విత్తనాలకని గోధుమలుకొని తమ గ్రామాలకు తీసుకు వెళ్ళారు. అవి లాగోధుమలకు ఎంత గిరాకీ ఏర్పడిందంటే-చందన్ రాంతన నిమిత్తం తీసివుంచుకున్న విత్తనాలలో కొంతకూడా అమ్మవలసి వచ్చింది. ఈ విధంగా ఈ రబీ కాలంలో 40 హెక్టేర్ల వైశాల్యంలో సోనోరా 64 పండించడానికి చందన్ రామ్ కారకుడయాడు.

ఈ స్వర్ణ తుల్యమైన "సోనోరా 64"ను గురించి చందన్ రామ్ ఇట్లా అంటాడు" అది బాగా ఎరువులను కోరుతుంది. నీరు కావాలంటుంది, కాని అంత బాగా దిగుబడినీ ఇస్తుంది. నా ఈ 0.8 హెక్టేర్లు భూమి నుండి 50 క్వింటాల్స్ గోధుమలు వచ్చాయి. ఈ సారి నా 8 హెక్టేర్ల భూమినుండి 600 క్వింటాల్స్ గోధుమలు రావాలి. అందుకోసం కృషి చేస్తాను"

డాక్టర్ హెచ్. డబ్ల్యు. భట్

దయ కాకాలు కలిగిన రైతులు చెన్నుకున్నారు. వారిలో ఒకడు దాదాపూర్ గ్రామవాసి అయిన 55 ఏళ్ళ చందన్ రామ్ అయిదుగురు రైతులకు హెక్టారుకు 41 క్వింటాల్సు కన్న ఎక్కువ దిగుబడి లభించింది. కాని చందర్ రామ్ వారినంద

ప్లెబిసైట్ ఫ్రంట్‌లోని ఇరువర్గాలమధ్యకొట్లాట

శ్రీనగర్, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

ఇక్కడకు 20 మైళ్ళ దూరాన కల్హాల్ వద్ద ప్లెబిసైట్ ఫ్రంట్‌లోని ఇరువర్గాలమధ్య సంఘర్షణ సంభవించిన ఫలితంగా పలువురు గాయపడ్డారు.

ఇండిపెండెంటుఅభ్యర్థిగాఎన్నికలలో పోటీచేస్తున్న ఫ్రంట్ ప్రధాన కార్యదర్శిఅలీమహ్మద్ వాయక్ అనుయాయులకు ఎన్నికలను బాయ్‌కాట్ చేయాలనే తీవ్రవాదులకూ మధ్య సంఘర్షణ సంభవించింది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలనూ విడదీశారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

నారాయణ్ పేట మున్సిపల్ చైర్మన్ రాజమల్లయ్య మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 12

నారాయణ్ పేట పురపాలకసంఘం అధ్యక్షుడు పి.సి.సి సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ సహకారి ఉన్నిమిల్లులు (మహబూబ్‌నగర్) ప్రధాన స్థావకులలో నొకరు అయిన శ్రీ పి. రాజమల్లయ్య ఈనెల 6వ తేదీ ఆదివారంనాడు గుండెపోటు వల్ల మరణించారు.

కాసనసభ్యుడు, పి.సి.సి అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు కల్యాణి ఉన్నిమిల్స్ ప్రొసైటి అధ్యక్షుడు శ్రీ ఎం. నరసప్ప, సొసైటీ కార్యదర్శి శ్రీ జి. సహదేవ్, శ్రీ ఎం. జలీల్ ప్రభృతులు నారాయణ్ పేట స్థానిక ప్రముఖులలో నొకరైన శ్రీ రాజమల్లయ్య అకాల మరణానికి, గాఢసంతాపం వెలిబుచ్చుతూ అయనలేని లోటత కాంగ్రెస్ సంస్థకు ఉన్ని పరిశ్రమకు తీరని లోటని చెప్పారు.

హెడ్మాస్టర్ల అకౌంట్స్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

సెకండరీ స్కూళ్ళు ట్రైనింగ్ స్కూళ్ల హెడ్మాస్టర్ల అకౌంట్ టెస్ట్ పరీక్షలు ఈ నెల 27, 28వ తేదీలలో జరుగునాయని ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయం జారీ చేసిన అధికార ప్రకటన తెలియచేస్తున్నది.



వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎ. పుల్లారెడ్డి 27వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో కుమారి నిమ్మి రామచంద్రరావుకు బహుమతి ప్రదానం చేసినప్పటి దృశ్యం.

ఎగ్జిబిషన్‌లో పుల్లారెడ్డి బహుమతుల ప్రదానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11

వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎ. పుల్లారెడ్డి, 27 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో కుమారి నిమ్మిరామచంద్రరావు ఉత్తమమైన అవార్డు-పాహిద్రాత పెంచినందుకు మొదటిబహుమతిని కార్యాన్ల ప్రథమబహుమతి పోలిశెట్టికి ఇచ్చారు.

ఈసందర్భంలో శ్రీపుల్లారెడ్డి ప్రసంగిస్తూ బహుమాన గ్రహీతలను అభినందించారు. ఇటువంటి పోటీలవల్ల పెరటితోటల పెంపకం అభివృద్ధి కెందగలదని ఆయన అన్నారు రెండుసంవత్సరాలు వరుసగా ప్రథమబహుమతిని గెలుచుకొనిన శ్రీ పోలిశెట్టిని వైస్ ఛాన్సలర్ ప్రత్యేకంగా అభినందించారు

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. రాజగోపాల్ ప్రత్యేకంగా ఒకపీలుకు ఉత్తమ ప్రాతపండించిన వారికి బహుకరించారు

వ్యవసాయశాఖ డైరెక్టరు పండ్లు, పువ్వులు, కూరగాయలు, పైరుల ఉపసంఘం అధ్యక్షుడు డాక్టర్ టి. విరెడ్డికూడా పాల్గొనారైనారు.

చైనాలో కల్లోలాలకు ప్రభుత్వ విధానాలే మూలకారణం

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 12 (పి.టి.ఐ)

భారతదేశం అనుసరిస్తున్న అలీన విధానాన్ని భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా నిన్నటి రోజున సమర్థిస్తూ, "అలీన విధానం నిరుపయోగకరమైనదనీ, ఈ విధాన్నా అనుసరించడంవల్లనే, మన దేశంపై చైనా దురాక్రమణ జరిపిన కాలంలో దేశాన్ని ఆదుకొనే మిత్రదేశాలులేక ఏకాకిగా వుండిపోవలసివచ్చిందని" పేర్కొనే విమర్శలను ఖండించారు.

1962వ సంవత్సరంలో సంప్రాప్తించిన సంఘటన, అలీన్య విధానపు నిరుపయోగతను వెల్లడిచేదానికంటె చైనా దేశపు దురాక్రమణోద్దేశాలను బట్టబయలు చేసిందని విదేశాంగ శాఖకార్యదర్శి చెప్పారు. "చైనాతలపెట్టిన విద్రోహచర్యవల్ల, తన భూభాగాన్ని సంరక్షించుకోవడానికి భారతదేశం పోరాటానికి దిగవలసివచ్చిందిగాని, తాను అనుసరిస్తున్న విధానంవల్ల మాత్రం కాదనికూడా" శ్రీ ఝా చెప్పారు.

అలీన విధానపు మౌలిక సిద్ధాంతాలు శ్రేయోసంపన్నులనీ, వాటిలో ఎట్టిమార్పూలేదనీ శ్రీ ఝా వక్కాణించారు. "కాని ఈ విధాన్ని అమలుపరచడంలోను, దీనికి నిర్వచనం చెప్పుకోవడంలోను కొంత వరకు పట్టు విడుపులు వుండడం అవసరం," ఈనాడు ఏదో ఒక సైనిక కూటంలో చేరినదేశాలతో అలీనరాజ్యాలకు ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నవని ఆయన చెప్పారు అలీనవిధానంపట్ల అమెరికా ప్రభుత్వ వైఖరి పూర్తిగా మారింది. ఈ విధానంపట్ల అమెరికాకు ద్వేషంలేదు. ఈ సందర్భంలో సోవియట్ యూనియన్‌కు గల మొండివైఖరి పడలుతూందని కూడా శ్రీ ఝా తెలిపారు.

భారతదేశ విదేశాంగ విధానం

వాణిజ్య పట్టభద్రుల సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన సభలో భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఝా. "భారత దేశ విదేశాంగ విధానం"పై ఉపన్యసిస్తూ భారతదేశం రూపొందించిన అలీన విధానం యొక్క విశిష్టలక్షణాలను వివరించారు.

రెండు ప్రధాన అధికార కూటములుగా ప్రపంచదేశాలు స్థిరపడుతున్న కాలంలో, అలీనవిధానం రూపొందించబడిందని శ్రీ ఝా చెప్పారు. ఈ అధికార కూటములు నేడు అదృశ్యమౌతున్నాయి. ఆనాడు పర్యాప్తమైన ప్రచ్ఛన్న యుద్ధ విధానంనుండి అలీన విధానం రూపొందింది. ఈనాడు ఒకే విధంగా అధికార వికేంద్రీకరణ జరిగింది. సామ్రాజ్యవిస్తరణాభిలాషతోను దురాక్రమణలను, విప్లవాలను కొనసాగించాలనే దురుద్దేశంతోను. చైనా ఈనాడు అక్షాయుధాలుగలశాస్త్రంగా రూపొందింది.

అలీన విధానం చైనాకు వర్తించదని శ్రీ ఝా అభిప్రాయపడ్డారు. పంచశీల సిద్ధాంతాలను ఏనాడు చైనా భగ్నం చేసిందో స్వర్గీయ జవాహర్ లాల్ నెహ్రూ ఆనాడే ఈ విషయాన్ని స్పష్టీకరించారు. భారతీయత సహజీవన సిద్ధాంతాన్ని చైనా పాటించలేదు. "ఇది మనందరి తెచ్చుకొనిన పరిస్థితి కాదు. మనదేశ శ్రేయస్సు దృష్ట్యా చైనాపట్ల కర్తవ్యత్వ వైఖరిని అనుసరించక తప్పదు."

"మన విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవడానికి పెక్కు అనూహ్య పరిస్థితులను యెదుర్కొనవలసి వచ్చిందని" శ్రీ ఝా చెప్పారు.

భారత-పాకిస్తాన్ సంబంధాలు

భారత - పాకిస్తాన్ సంబంధాలను గురించి విదేశాంగశాఖ కార్యదర్శి ప్రస్తావించి, ఉభయ సాంస్కృతిక సంబంధాలు కలిగినట్టి, దగ్గర పొరుగు దేశంతో సుహృద్భావ సంబంధాలను పెంపొందించుకోవడంపట్ల భారతదేశం ప్రత్యేకత వహిస్తూందని చెప్పారు. కాని పాకిస్తాన్ సందర్భంలో ఒక ప్రత్యేకమైన అధిక్యతాభావం గోచరిస్తూంది. పాకిస్తానీలు-తామే అధికులమనీ, హిందువులతో కలిసిమెలిసి జీవించడం వీలుపడదనీ భావిస్తారు. ఇటువంటి వైఖరి కొనసాగినంతకాలం సుహృద్భావ పూరితమైన మైత్రి సంబంధాలు నెలకొనడం దుష్కరం."

ఈ దేశంలో కూడా ఇటువంటి అధిక్యతాభావమే గోచరిస్తూందని కూడా శ్రీ ఝా అభిప్రాయ పడ్డారు. ఇటువంటి భావనా విధానాన్ని విడనాడి హేతువాదయుక్తమైన వైఖరిని అనుసరించాలని ఆయన సూచించారు. అప్పుడు మాత్రమే రెండుదేశాలు, సన్నిహితమై ప్రయోజనాలను సాధించడానికి ఒకదానితో ఒకటి సహకరించుకోగలవని ఆయన చెప్పారు.

అధిక్యతాభావంతో, భారతదేశంపై దురాక్రమణ జరిపినప్పిమ్మట, పాకిస్తాన్‌కు దుష్ఫలితాలు అనుభవంలోకి వచ్చినాయి.

కమ్యూనిస్టు చైనాలో సంప్రాప్తిస్తున్న సంఘటనలను గురించి శ్రీ ఝా ప్రస్తావించి, నేడుచైనా దేశంలోను, ఇతర దేశాలలోను దీటతో ప్రచారం చేస్తున్న సిద్ధాంతాల దుష్ఫలితాలకు క్రమేణ పశ్చాత్తాపపడకతప్పదని పెచ్చరించారు. ఈనాడు ప్రపంచంలో, చైనా దేశమొక్కటి మాత్రమే ఏకాకిగా వుంటూందని ఆయన తెలిపారు.

భారతదేశం రష్యా, అమెరికా దేశాలతో గల సంబంధాలను అత్యంతప్రధానమైనవిగా పరిగణిస్తూందని విదేశాంగ శాఖ కార్యదర్శి ఇండియాకు పై రెండు దేశాలు అమూల్యమైన ఆర్థికసహాయం చేసినాయి. "మన స్వీయ విధానాలకు, జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైన రీతిలో ఉభయదేశాలతోను మైత్రిసంబంధాలను పెంపొందించుకోవడమే భారతప్రభుత్వ లక్ష్యం.

భారతదేశపు అణ్వస్త్రవిధానం ఒక జటిల సమస్యయని శ్రీ ఝా చెప్పారు. అణ్వస్త్రముల వ్యాప్తిని అరికట్టాలని భారతప్రభుత్వం ఆశిస్తున్నది. కాని చైనా అణ్వాయుధాలు గల దేశంగా రూపొందడంతో మనదేశం ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవడంలో తప్పేమీలేదని ఆయన వివరించారు.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాలల ఉత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12

రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ కళాశాలలో ఈ నెల 18 నుండి 19 వ తేదీ వరకు జరిగే రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల సాంస్కృతిక సాహిత్య క్రీడోత్సవాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎ. పుల్లారెడ్డి ప్రారంభిస్తారు. ఉత్సవాల ఆఖరు రోజున జరిగే సభకు మైసూరు వ్యవసాయ విశ్వవిద్యాలయవైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.పి వాయక్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారు.

వారం రోజుల పాటు కొనసాగే ఉత్సవ కార్యక్రమాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన 7 కళాశాలల విద్యార్థులు సుమారు 600మంది పాల్గొంటారు.

అగ్ని ప్రమాదంలో నాగారాష్ట్ర ప్రభుత్వ సచివాలయం దగ్ధం

లోహిమా ఫిబ్రవరి 12 (యు.ఎస్.ఐ)

నాగారాష్ట్ర ప్రభుత్వ సచివాలయం యావత్తు నిన్నరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదానికి ఆహుతియై పోయింది.

అగ్నిప్రమాదం యెందువల్ల కలిగిందో తెలుసుకోవడానికి దర్యాప్తుజరుగుతున్నప్పటికీ, అది కేవలం ప్రమాద కారణాన సంభవించినట్లు కాముకాలిస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యు.ఎస్.ఐ. విలేకరికి టెలిఫోన్ చెప్పారు.

